ప్రకాశం జిల్లా తేది:18.10.2024

**శాంతి భద్రతల దృష్ట్యా, నేరాలు నియంత్రణకు రాత్రి వేళ స్వయంగా తనిఖీలు నిర్వహించిన ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీ ఏ ఆర్ దామోదర్ ఐపీయస్ గారు**

**జిల్లా వ్యాప్తంగా కొత్త వ్యకులను, అనుమానితులను గుర్తించటకు స్పెషల్ డ్రైవ్ నిర్వహించిన పోలీసులు**

జిల్లాలోని శాంతిభద్రతల దృష్ట్యా, నేరాలు నియంత్రణకు రాత్రి వేళ జిల్లా కేంద్రంలో గస్తీ పర్యవేక్షించేందుకు స్వయంగా జిల్లా ఎస్పీ గారు రాత్రి ఒంగోలులోని రామ్ నగర్, భాగ్యనగర్, మంగమూరు రోడ్డు, NSP కెనాల్, త్రోవగుంట మరియు ముఖ్యమైన పలు ప్రదేశాలలోను జిల్లా ఎస్పీ గారు సందర్శించి సిబ్బందికి మరియు అధికారులకు పలు సూచనలు తెలియచేసారు.

వాహనాల తనిఖీలు నిర్వహించాలని, అనుమానితులు, గుర్తు తెలియని వ్యక్తులను నిలిపి వివరాలు తెలుసుకోవాలని, ఆధార్ కార్డులు పరిశీలించాలని, అనుమానితులను పోలీసుస్టేషన్ కు తరలించి విచారణ చేయాలన్నారు. ఎలాంటి సంఘటనలు జరగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

పోలీసులు నాకాబందీ నిర్వహించారు. ఒంగోలు టౌన్ లో 35 టీములు, జిల్లా వ్యాప్తంగా పోలీస్ అధికారులు మరియు సిబ్బంది ఆయా పోలీస్ స్టేషన్ పరిధిలోని నిర్వహిస్తున్న ప్రత్యేక డ్రైవ్ లో భాగంగా హైవేలు, రైల్వే స్టేషన్లు, బస్టాండ్లు, గ్రామ శివారులు, ఫ్లైఓవర్ల పక్కన నివసించే అనుమానితుల వ్యక్తులను మరియు కొత్త వ్యక్తులను విచారణ మరియు వాహనాలు తనిఖీలు చేస్తున్నారు.
రాత్రి గస్తీ సమయంలో బీట్ లను తరుచుగా తనిఖీ చేస్తూ అధికారులు సిబ్బంది అప్రమత్తం చేస్తున్నారు. బీట్ సమయంలో ఫింగర్ ప్రింట్స్ ఐడెంటిఫికేషన్ డివైస్ ద్వారా అనుమానాస్పద వ్యక్తులను తనిఖీ చేశారు.

ఇళ్లల్లో జరిగే దొంగతనాల నియంత్రణకు పోలీసు పరంగా అన్ని రకాల ముందస్తు చర్యలు చేపట్టడుతున్నామన్నారు. వివాహాలు, పండుగలకు ఊరికి వెళుతున్న ప్రజలు విలువైన వస్తువులు, ఆభరణాలు ఇంట్లో పెట్టుకోకూడదు... బ్యాంకుల్లో సురక్షితం చేసుకోవాలని విజ్ఞప్తి చేసారు.

ఎవరికైనా అనుమానుస్పద వ్యక్తులు ఉంటే వెంటనే డయల్ -112/100 లేదా స్థానిక పోలీస్ స్టేషన్ కు తెలియచేయాలని ఎస్పీ గారు ప్రజలను కోరారు.

అదేవిధంగా జిల్లావ్యాప్తంగా ఆయా పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీస్ అధికారులు డిఎస్పీలు,సీఐలు,ఎస్సైలు మరియు సిబ్బంది ముఖ్యమైన ప్రదేశాలలో శాంతి భద్రతల దృష్ట్యా, నేరాల నియంత్రణకు, సమర్థవంతంగా విధులు నిర్వహిస్తున్నారు.






